# దుర్గి లో విజయవంతంగా ప్రపంచ యోగా దినోత్సవం



ఐ ఎన్ బి టైమ్స్ దుర్గి ప్రతినిధి జూన్ 21:
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం నందు ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఈరోజు కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు దుర్గి గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు దుర్గి మండల ప్రభుత్వ అధికారులు, స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు గ్రామ పెద్దలు, గ్రామస్తులు యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# ఎగువ పల్నాడు పారిశ్రామికాభివృద్ధే ధ్యేయం..!

**రూ. 4 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం..!**




ఐ ఎన్ బి టైమ్స్ దుర్గి ప్రతినిధి జూన్21: వెనకబడిన ఎగువ పల్నాడైన మాచర్ల నియోజకవర్గంలో పారిశ్రామికాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని మాచర్ల రూరల్ మండలం, రాయవరం సివారులోని ఏపీఐఐసీ ( ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌళిక సదుపాయాల కార్పోరేషన్ ) వారి ఎంఎస్ఎంఈ పార్క్ నందు దాదాపు రూ. 4 కోట్ల నిధులతో మౌళిక వసతుల నిర్మాణాలకు ఎమ్మెల్యే జూలకంటి శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఐఐసీ పార్క్ నందు అన్నీ రకాల మౌళిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ పారిశ్రామిక పార్క్ నందు ఫేజ్ -1 కింద ప్రస్తుతానికి దాదాపు రూ. 7 కోట్లతో పనులు నిర్వహించాల్సిన ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో సిస్టమ్ ద్వారా పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందని వెల్లడించారు. నియోజకవర్గంలోని అన్నీరంగాల ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏకాగ్రత నిచే గొప్ప సాధనం.. ఆరోగ్యానికిది దివ్య ఔషధం

అంతర్జాతీయ యోగా దినోత్సవం.



ఐ ఎన్ బి టైమ్స్ రాజుపాలెం మండలం ప్రతినిధి జూన్ 21 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 వరకు ఇవాళ అనేక దేశాలోఘనంగా యోగ కార్యక్రమాలు నిర హిసునారు ఈనేపథ్యంలో యోగా ప్రాముఖ్యత గురించి నీపుణులవి వరించారు ప్రతి ఒక్కరూ యోగా చేయాలని దీనితో ఆరోగ్యాన్ని మెరుగుపరచటం మానసిక ప్రశాంతను పొందటం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు రాజుపాలెం మండలం తహసిల్దార్ %చీ% దుర్గేశ్వరరావు, జీవి సత్యనారాయణ, ఇ ఓపి ఆర్ డి పగడాల మొక్కంటి, ఎంఈఓ మల్లికార్జున శర్మ పంచాయతీ సెక్రటరీ బి సురేష్ వీఆర్వో నాగలక్ష్మి స్థానిక నాయకులు పగడాల శ్రీనివాసరావు, పులిబండ్ల సాంబశివరావు, వాస వెంకటేశ్వర్లు, లంక వీరయ్య, జంగం రాజేశ్వరరావు, కేదారి రమేష్ చొక్కా శ్రీనివాసరావు జలపాటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించిన ముటుకూరు సచివాలయ సిబ్బంది.

ఐ ఎన్ బి టైమ్స్ దుర్గి ప్రతినిధి జూన్ 21 :
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో ముటుకూరు గ్రామ పంచాయతీ సెక్రటరీ తన్నూరు గజేంద్రనాథ్ మరియు సచివాలయ సిబ్బంది. గ్రామ పెద్దల సహకారంతో యోగేంద్ర కార్యక్రమం గ్రామంలో అనేక చోట్ల విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజేంద్రనాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడానికి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది. అలాగే పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతగానో ఉత్సాహం చూపించిన విధానం తనకు ఎంతగానో సంతోషం కలగజేసిందని అలాగే ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం యోగా చేయడం ద్వారా మెదడులోని ఆలోచనల ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా జీవిస్తారని ఆయన తెలియజేశారు. తదనంతరం సచివాలయ సిబ్బంది. ద్వారా మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ అసిస్టెంట్ రాజకుమార్ యోగాంద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పాఠశాల విద్యార్థులకు అనేక యోగాసనాలను నేర్పించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెల్ఫేర్ అసిస్టెంట్ రాంబాబు ద్వారా యోగేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులకు



యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వారికి తెలియజేశారు. అలాగే పీహెచ్ లో ఎ ఎన్ యమ్ విజయ పి మల్లేశ్వరి ద్వారా యోగేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించి యోగ వల్ల కలిగే అనేక ప్రయోజనాలను తెలియజేసే యోగాసనాలు నేర్పించారు. అలాగే ఎస్సీ కాలనీలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ కుమార్ ద్వారా యోగేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించి ఎస్సీ కాలనీ వాసులకు యోగ వల్ల శరీరం ధృఢత్వంతో ఆరోగ్యంగా జీవిస్తారని వారు తెలియజేశారు. అలాగే సచివాలయంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులతో సచివాలయ సిబ్బంది. యోగేంద్ర కార్యక్రమం నిర్వహించి ప్రతిరోజు యోగా చేయడం వల్ల కలిగే అనేక ప్రయోజనాలను తెలియజేసి అనేక యోగ హసనాలు నేర్పించి ప్రతిరోజు యోగా చేసి తమ ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని సచివాలయ సిబ్బంది. తెలియజేశారు. తదనంతరం గ్రామ సర్పంచ్ గణపాటి చెన్నై మాట్లాడుతూ ముట్టుకూరు గ్రామ ప్రజలు ఇలాంటి అనేక మంచి కార్యక్రమాల్లో పాల్గొనితమ గ్రామ ప్రజలు అభివృద్ధిలో ముందుకు అడుగులు వేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొండపాటి చెన్నయ్య, లింగా పుల్లయ్య, నేలవెల్లి సుబ్బారావు, మండల పరిషత్ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యా కమిటీ చైర్మన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎస్సీ కాలనీవాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ

ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 21: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) జాతీయ సేవా పథకం (%చీూూ%) ఆధ్వర్యంలో జూన్ 21, 2025న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశ్వవిద్యాలయ ఇండోర్ స్టేడియంలో ఉత్సాహభరితంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని జేఎన్టీయూహెచ్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్. శోభా రాణి నిర్వహించారు.
కార్యక్రమాన్ని ప్రొఫెసర్ ఎస్. శోభా రాణి స్వాగతోపన్యాసంతో ప్రారంభించగా, అనంతరం
లి ప్రొఫెసర్ జి. వెంకట నరసింహ రెడ్డి , ప్రిన్సిపాల్, యూసీఈఎస్‌టిహెచ్
లి ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు , రిజిస్ట్రార్
లి ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డి , రెక్టర్
యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి హాజరై, అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రాముఖ్యతను విశదీకరించారు. ఉత్తర గోళార్థంలో జూన్ 21 సంవత్సరంలోనే పొడవైన రోజు కావడం వల్ల దీన్ని ప్రకాశాన్ని, జీవశక్తిని, చైతన్యాన్ని సూచించే రోజుగా పరిగణిస్తారని, అందుకే ఈ తేదీన యోగా దినోత్సవం జరుపుకుంటారని ఆయన తెలిపారు.



యోగా శారీరక ఆరోగ్యంతో పాటు భావోద్వేగ పరిపక్వత, మానసిక శాంతికి ఎంతో అవసరమని చెప్పారు. విద్యార్థులు చదువుల ఒత్తిడిని తగ్గించుక ోవడానికి మరియు సుఖపూరిత జీవితం గడపడానికి యోగాను నిత్యచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్–ఎస్ విభాగాన్ని ఆయన అభినందించారు.తరువాత, వివేకానంద యోగా అనుసంధాన సంస్థ (%హ్యూూూ%) నుంచి పద్మజా సోమరౌతు, సర్టిఫైడ్ ఇన్‌స్ట్రక్టర్ ఆధ్వర్యంలో ఒక గంట పాటు యోగా సెషన్ నిర్వహించబడింది. ఇందులో ఆసనాలు, ప్రాణాయామాలు మరియు ధ్యాన పద్ధతులు నిర్వహించబడ్డాయి.
కార్యక్రమం చివరగా ప్రొఫెసర్ ఎస్. శోభా రాణి గారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వాలంటీర్లు మరియు నిర్వహణ బృందానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.
జేఎన్టీయూహెచ్ ఆరోగ్యపరమైన, మానసిక శ్రేయస్సుతో కూడిన జీవనవిధానాన్ని విద్యార్థుల్లో పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు?

# యోగ" శారీరక, మానసిక ఆరోగ్య రుగ్మతలకు వైద్యం

ఐ ఎన్ బి టైమ్స్ నాయుడు పేట ప్రతినిధి మేనకూరు జూన్ 21 : యోగ వ్యాయామం ప్రతి వ్యక్తి మానసిక, శారీరక రుగ్మతలకు మంచి వైద్యంలో పనిచేస్తుందని నాయుడుపేట జడ్పిటిసి సభ్యురాలు కట్టా.జ్యోతి రెడ్డి సూచించారు. శనివారం అంతర్జాతీయ యోగ డే పురస్కరించుకొని మేనకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి యోగ ఆసన కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ ప్రసాద్, ఎంపీడీవో సురేష్ బాబు, కట్ట సుధాకర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి ఎం అశోక్ కుమార్, హెచ్ఎం కవిత, ఉపాధ్యాయులు యోగ ఆసనాల్లో పాల్గొని యోగ డే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాబాక గ్రామానికి చెందిన గుంటపూడి కవిత నిర్వహించిన యోగ ఆసనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జ్యోతి రెడ్డి మాట్లాడుతూ పురాతనమైన యోగ విద్య వెలుగులోకి తీసుకురావడానికి ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఉందన్నారు. ప్రతి వ్యక్తి దైనందిన






జీవితంలో యోగాకు కొంత సమయం కేటాయించి ధ్యానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ఆరోగ్యంతో పాటు, మానసికమైన ఒత్తిళ్లు, మత్తు బానిసత్వాన్ని కూడా విముక్తి చేస్తుందని తెలియజేశారు. యోగాను దిన చర్యలు ఒక భాగం చేసుకోవాలని, మహిళల శారీర ఆకృతికి దోహదపడుతుందని కూడా చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కట్ట సుధాకర్ రెడ్డి, పేరం శెట్టి శ్రీరామ్ ప్రసాద్ లను పాఠశాల సిబ్బంది శాలువాతో సన్మానించారు. యోగ విన్యాసాలు నిర్వహించిన విద్యార్థి కవితను సెక్రటరీ అశోక్ కుమార్ అభినందించారు ఈ కార్యక్రమంలో ,



సచివాలయ సిబ్బంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

